సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు

- నడిగూడెం మండలంలో విరివిగా సాగు
- ఆసక్తి చూపుతున్న రైతులు


రత్నవరంలో జీవామృతం తయారు చేస్తున్న రైతు రామారావు


ద్రావణం తయారు చేస్తున్న వెంకట్‌రెడ్డి దంపతులు

నడిగూడెం : రోజు రోజుకు వ్యవసాయ రంగంలో మార్పులు చేసుకుంటున్నాయి. ఓ వైపు పెట్టుబడులు అధికంగా పెరుగుతుండడంతో సరైన పంట దిగుబడులు రాక రైతులు అప్పుల పాలవుతున్నారు. మరో వైపు పండించే పంటల్లో రసాయనాలతో సాగు చేస్తుండడంగా విషతుల్యమైన ఆహారం తీసుకుంటుండడంతో అనేక మంది రోగాల పాలువుతున్నారు. ముఖ్యంగా రసాయన ఎరువులు ఉపయోగిస్తుండడంతో భూసారం దెబ్బతింటున్నది. పంటలకు ఛీడ, పీడల నివారణకు ఇష్టారాజ్యంగా రసాయన పురుగు మందులు, తెగుళ్ళ మందులు, ప్రధానంగా కలుపు మందులు ఉపయోగిస్తుండడంతో షుగర్, బీపీ జబ్బులతో పాటు, కిడ్నీలు చెడిపోవడం ,ఇప్పటికే ఇంటికొకరికి వ్యాపించడంతో పాటు క్యాన్సర్ వ్యాధి మాత్రం చాప క్రింద నీరుగా వ్యాపిస్తున్నది. అలాగే వయస్సుతో తేడా లేకుండా గుండె పోటు రావడంతో అనేక మంది మృతి చెందుతున్నారు. రోగుల సంఖ్యతో పాటు పట్టణ, ఆస్పత్రుల సంఖ్య, మెడికల్ షాపుల సంఖ్య పెరుగుతున్నది. ఇలాంటి పరిస్థితులలో రైతుల్లో రోజు రోజుకూ మండలంలో రైతుల్లో చైతన్యం పెరుగుతున్నది. పలువురు తమ కుటుంబ అవసరాల కోసం, ఇంకా పలువురు తమ కుటుంబ అవసరాలతో పాటు, మార్కెటింగ్ కోసం కూడా సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ పితామహుడు డాక్టర్.సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో అనేక మంది సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ పెట్టుబడులను తగ్గించుకొని నాణ్యమైన పంటను సాగు చేసుకుంటున్నారు.

పలు శిక్షణలు, అవగాహన సదస్సులతో ..

గతంలో ప్రకృతి వ్యవసాయం పితామహుడు సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో ఆయన వద్ద తీసుకున్న శిక్షణలు, స్వచ్ఛంద సంస్థల సదస్సులు, వ్యవసాయ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులతో చైతన్యం అయి సేంద్రియ వ్యవసాయం చేసుకుంటుకున్నారు. అలాగే ఒక రైతును చూసి, మరొక రైతు కూడా సేంద్రియ వ్యవసాయంపై ఉన్న నమ్మకంతో ఒక్క ఆవుతో 30 ఎకరాల వరకు సాగు చేయవచ్చని సుభాష్ పాలేకర్ చెప్పిన విధానాన్ని పాటిస్తూ గ్రామాలలో ఆదర్శంగా నిలుస్తున్నారు పలువురు రైతులు. మండల పరిధిలోని నారాయణపురం, రత్నవరం, రామాపురం, తెల్లబల్లి, సిరిపురం, బృందావనపురం, చెన్నకేశ్వాపురం గ్రామాలకు చెందిన పలువురు రైతులు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపుతున్నారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా రసాయన ఎరువులకు బదులుగా ఘన జీవామృతం, ద్రవజీవామృతం, పశువుల పెంట, పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, నవధాన్యాలు సాగు చేస్తున్నారు. ఇంకా పంటలలో నేల ద్వారా తెగుళ్ల ఆశించకుండా భీజామృతంతో విత్తన శుద్ధి, పంటలలో ఆశించే ఛీడ, పీడల నివారణ కోసం నీమాస్త్రం, వేపగింజల కషాయం, వేప ఆకుల కషాయం, అగ్నిహస్త్రం, బ్రహ్మాస్త్రం,దశపర్ణి కషాయం, ఆవు, మూత్రం పేడ ద్రావణం, ఇంగువ కషాయం, పుల్లటి మజ్జిగ తదితర ద్రావణాలను ఉపయోగిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడులను పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు రైతులు.

రెండేళ్లుగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న



గత రెండు సంవత్సరాల నుంచి నాకున్న 8 ఎకరాల భూమిలో ఒక అర ఎకరంలో మా కుటుంబ అవసరాల కోసం సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాను. ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా కేవలం జీవామృతం, వేప గింజల ద్రావణం ఉపయోగిస్తూ సాగు చేపట్టాను. తొలి సీజన్‌లో 10 బస్తాలు, రెండు సీజన్‌లో 12 బస్తాల దిగుబడి వచ్చింది. వ్యవసాయంలో రోజు రోజుకూ పెట్టుబడులు అధికంగా పెరుగుతున్నాయి.

– కన్నెబోయిన రామారావు, రత్నవరం

రైతులు ముందుకు వస్తున్నారు



గత కొద్ది సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయంపై రైతుల్లో చైతన్యం పెరిగింది. ఒకరిని చూసి మరొకరు రైతులు రసాయన రహిత వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా నేల ఆరోగ్యంగా ఉంటే నాణ్యమైన పంట వస్తుంది. అదే పంటను కుటుంబ అవసరాల కోసం, ఇంకా కొందరు రైతులు వ్యాపారం ఈ సేంద్రియ వ్యవసాయాన్ని మలుచుకున్నారు. ప్రతి రైతు ముందుకొచ్చి కుటుంబ అవసరాల కోసం సాగు చేసుకోవాలి.

– ఎం.రాజగోపాలరావు, వ్యవసాయాధికారి, నడిగూడెం

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి


మాట్లాడుతున్న చల్లా శ్రీలత

హుజూర్‌నగర్ : ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, నియోజకవర్గ ఇంచార్జి చల్లా శ్రీలత డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 8 స్థానాలలో గెలిపించి కాంగ్రెస్‌కు సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు బీజేపీ సెల్యూట్ చేస్తుందని అన్నారు. వివిధ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేవరకు ఆయా అంశాలపై బీజేపీ పోరాటం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, నాయకులు జి గోపి, కె నాగరాజు, ఎం లక్ష్మణ్, నాగేంద్రచారి, బి ఉపేందర్, నాగరాజు, నరసింహారావు, సిసింద్రీ, పి గోపి, నాగేశ్వరరావు, విజయ్, బలవంత్ సింగ్, సాయి, సతీష్, కోటయ్యచారి, మట్టయ్య, వెంకయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో జాప్యం తగదు

గరిడేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి చల్లా శ్రీలతరెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 సీట్లకు గాను 8సీట్లను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సరి సమానంగా తెలంగాణ ప్రజలు నిలిపారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను జాప్యం చేస్తుందన్నారు. రేషన్‌కార్డులు, ఆయుష్మాన్‌భారత్, ఫీజు రీయంబర్స్‌మెంట్, రుణమాఫీ, రైతుభరోసా, విద్యార్థులకు ఇచ్చిన గ్యారెంటీలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, 2లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్, క్షీణించిన శాంతి భద్రతలు, గ్రామ పంచాయతీలకు గ్రహణం, దాన్యం కుంభకోణం తదితర అంశాలపై బీజేపీ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నాయకులు అంజయ్య, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడువాయిలో పంటకాలువ ఆక్రమణ


పంటకాలువకు వేసిన గూనలు

మునగాల: మండలంలోని తాడువాయి శివారులో గల మొద్దులచెరువు కింద సాగయ్యే భూములకు వచ్చే పంట కాలువను గ్రామానికి చెందిన ఓ రైతు ఆక్రమించుకున్నాడని బాధత రైతులు కోట వెంకటయ్య, కోట శ్రీరాములు, కోట అలీబాబులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటకాలువలో గూనలు వేయడం మూలంగా వరద ఉధృతి ఎక్కువై పంట పొలాలు వరదనీటితో మునిగే అవకాశం ఉందని, ఈ విషయమై తాము వారం రోజుల క్రితం తహసీల్దార్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో ఆర్‌ఐ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి వెళ్లాడని తెలిపారు. కాని నేటి వరకు సమస్యకు పరిష్కారం లభించలేదని వారు వాపోయారు. తక్షణమే రెవెన్యూ సిబ్బంది ఆక్రమణ చేసిన పంటకాలువపై వేసిన గూనలు తొలగించాలని కోరారు.

క్లుప్తంగా

ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

కోదాడరూరల్ : ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా నూతన కార్యవర్గ కమిటీని పట్టణంలోని లాల్‌బంగ్లాలో జరిగిన 7వ మహాసభలో శనివారం రాత్రి ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ సమక్షంలో ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా మేకల రాజేశ్వరీ, ఉపాధ్యక్షులుగా బయ్య జయలక్ష్మి, అల్లుబెల్లి వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల రనసమ్మ, సహాయ కార్యదర్శులుగా పులుసు సుజాత, రామలింగమ్మ, కోశాధికారిగా గంటా కావ్యలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత తదితరులు ఉన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పంగ బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ సునిల్, ఉపాధ్యక్షులుగా రాపోలు సురేష్, సందీప్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా సలహాదారులు ఉదోజు శ్రీనివాసాచారి, గౌరవ అధ్యక్షులు చందమళ్ల శ్రీరాములు, మాజీ అధ్యక్షులు బాలస్వామి, సైదులు, రవి, వెంకటేశ్వర్లు, నర్సింహ్మాచారి, గణేష్, శంకర్, కిశోర్, తరుణ్, తేజ, శంకర్ తదితరులున్నారు.

ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నందలాల్


నందలాల్

చిలుకూరు: లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా చిలుకూరు మండలం దూదియాతండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాణోతు నందలాల్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం చిలుకూరులో విలేకరులకు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ కేంద్ర కమిటీ సమావేశంలో తనను నియామకం చేసినట్లుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ డెవలప్‌మెంట్ కమిషన్ చైర్మన్, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ చేతుల మీదిగా నియామక పత్రం అందుకున్నట్లుగా తెలిపారు.

లబ్ధిదారుల జాబితాను బయట పెట్టాలి

నడిగూడెం : నడిగూడెం మండలం తెల్లబల్లి సహకార సంఘంలో మొదటి విడత రుణమాఫీ అయిన లబ్ధిదారులు జాబితాను బయట పెట్టాలని వాయిలసింగారం గ్రామానికి చెందిన పలువురు సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంఘంలో మొదటి విడతగా 351 మందికి గాను కోటి రూపాయలకు పైగా రుణ మాఫీ జరిగినట్లు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం ముకుందాపురం గ్రామానికి చెందిన రెడ్డిపల్లి ఉపేందర్ -దుర్గాభవాని దంపతుల కుమారుడు గౌరవసాయి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవసాయి తాతయ్య సైదులు–యలమంచమ్మ దంపతులు ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, సిబ్బంది జ్యోతి, సరస్వతి, రాధ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నేరేడుచర్ల : నూతనంగా పట్టాపాసు పుస్తకాలను తీసుకున్న రైతులు రైతు బీమా కోసం ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తులను చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జావిద్ తెలిపారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ 2024 జూన్ 28వ తేది వరకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు 18 నుంచి 59 సంవత్సరాల లోపు ఉన్న రైతులందరు ఈ పథకానికి దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విగ్రహాల ఏర్పాటు

మద్దిరాల : చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏలేటి సత్తిరెడ్డి – వెంకటమ్మ విగ్రహాలను ఆదివారం గ్రామంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులు మాట్లాడారు. గ్రామంలో 30ఏళ్లపాటు సర్పంచ్‌గా ఎంతో సేవ చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి – వెంకటమ్మల మనవండ్లు సంజయ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, గ్రామస్తులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్‌రెడ్డి, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, తీకుల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల మున్సిపల్ మేనేజర్ బదిలీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలో మేనేజర్(ప్రస్తుతం ఇంచార్జీ కమిషనర్)గా పని చేస్తున్న యడవల్లి అశోక్‌రెడ్డి హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో మేనేజర్‌గా పని చేస్తున్న ఎస్‌కె యాకుబ్‌పాష నేరేడుచర్లకు బదిలీపై రానున్నారు.

చింతలపాలెంలో ఘనంగా గంగమ్మకు బోనాలు


చింతలపాలెంలో గంపలతో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మండల కేంద్రమైన చింతలపాలెంలో గ్రామస్తులు గంగమ్మ బోనాల పండగ ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున గంపలలో బోనాలను ఎత్తుకుని. పురుషులు ప్రభ బండ్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అనంతరం వాటితో ఆలయానికి వచ్చి గంగమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి మొక్కులు సమర్పించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన శ్రీరామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో డాక్టర్లు చెవి, ముక్కు, గొంతు, తల, మెడ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి పలువురికి మందులు అందజేశారు.అనంతరం వైద్యులను శాలువ, మొమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ డేవిడ్ విక్టర్ కుమార్, డాక్టర్ జి సిద్దేశ్వర ప్రసాద్, శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనుల పరిశీలన


దూపహాడ్‌లో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు పెన్‌పహాడ్ మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెంది అనేక రోగాలకు కారణమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో సంబంధిత అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులను అరికట్టాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు వేడిగా ఉన్న పదార్థాలనే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివ, పంచాయతీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను పారదర్శకంగా అమలుచేయాలి

భానుపురి : దేశంలో, రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వాలు ఎన్నికల హామీలను పారదర్శకంగా నిజమైన పేదలకు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ.. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజావ్యతిరేక విధానాలను మానుకొని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సృజన, అనంతుల మల్లేశ్వరి, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దీకొండ శీను, గుగులోతు రాజారామ్, నేలపట్ల చిన్న సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, పున్నం రమేష్, నాగరాజు, వాడపల్లి గోపి, సారెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు పొందాలి

భానుపురి : పట్టణంలోని ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ప్రభుత్వం అందజేసే లేబర్ కార్డు తీసుకోవాలని డివిజన్ తాపీ పనివారల సంఘం సూర్యాపేట అధ్యక్షుడు వల్దాస్ శ్రీను (రెబల్)అన్నారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డుతోపాటు సంఘం ఐడీ కార్డులు తీసుకున్నట్లయితే ఏ ప్రమాదం జరిగినా ప్రభుత్వంతోపాటు సంఘం కూడా ఆదుకునే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గుత్తి నగేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, ఉపాధ్యక్షుడు ఇరుగు దిండ్ల అంజయ్య, సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోలగాని భిక్షం గౌడ్, ఆర్గనైజర్ వంగూరి డానియల్, నామ సైదులు, గోనె నాగయ్య, మల్లెల నర్సిరెడ్డి, మామిడి గౌరయ్య, జానీ పాషా, పడిదల శ్రీను, వుబ్బపెల్లి నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, కొండయ్య, వెంకటరెడ్డి, రవికుమార్, శ్రీను పాల్గొన్నారు.

వైద్యాధికారి బదిలీ

అర్వపల్లి : అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి చరణ్ నూతనకల్ మండలానికి బదిలీ అయ్యారు. ఈయన ఇక్క డ ఆరేళ్ల నుంచి సీహెచ్‌ఓగా పనిచేస్తున్నారు. కాగా తిరుమలగిరి మండలంలో సామాజిక ఆరోగ్య అధికారిగా పనిచేస్తున్న బిచ్చునాయక్ ఇక్కడికి సీహెచ్‌ఓగా నియమితులయ్యారు.

సాయినాథుడికి భక్తజన నీరాజనాలు


నేరేడుచర్లలో గురుపౌర్ణమిలో భాగంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నేరేడుచర్ల : శ్రీసచ్చితానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కిజై ..ఓం సాయి.. శ్రీసాయి.. జయ జయ సాయి అంటూ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మండల వ్యాప్తంగా సాయి మందిరాలు మార్మోగాయి. ఆదివారం గురు పౌర్ణమిని పురస్కరించుకోని శ్రీషిరిడీసాయి నాథుడికి భక్తజనం నీరాజనాలు పలికారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో కొలువైన ఉన్న సాయినాథుడు మందిరంలో తెల్లవారు జాము నుంచే బాబా వారిని భక్తులు దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు దీరారు. ఆలయ ప్రధాన పూజారీ ఉగ్రదండి శివ ప్రసాదశర్మ, రవికుమారశర్మల ఆధ్వర్యంలో కాగడ హారతితో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నూతన వస్త్రాలతో పాటు పూలదండలతో విగ్రహాన్ని అలంకరించారు. మధ్యాహ్నం హరతి, గురుపూజ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్దంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ప్రముఖ వ్యాపార వేత్త, వాసవి క్లబ్ మాజీ రీజినల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు–పావని దపంతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రామకోటేశ్వర్‌రావు, శ్రీవాణి పాఠశాల డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, మై హోం సిమెంటు వైస్ ప్రెసిడెంట్ గుండా లక్ష్మీనారాయణ, సోమప్ప దేవాలయం కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయరణ, పులిజాల వెంకట రమణారావు,. సూరిబాబు, రాచకొండ రాంమోహన్ రావు, గుండా సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, మాశెట్టి సైదయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, గోపాలకష్ణ, కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, పరమేశం, శ్రీనివాస్‌రావు, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రావు, సుధాకర్, శ్రీను, మోహన్, నారాయణ, సైదయ్య తదితరులున్నారు.

చిలుకూరు: మండలంలోని బేతవోలు, చిలుకూరు, నారాయణపురం, ఆచార్యులగూడెం, రామాపురం తదితర గ్రామాల్లో ఆదివారం గురు పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మునగాల: మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉనన సాయిబాబా విగ్రహం వద్ద ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యాస పౌర్ణమి వేడుకలు

హుజూర్‌నగర్ : వ్యాస పౌర్ణమి వేడుకలను ఆదివారం హుజూర్‌నగర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరంలో శ్రీ అన్నమయ్య భజన బృందం సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మందిర పూజారి, పాలక వర్గ సభ్యులు, పుర ప్రముఖులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణానికి చెందిన వూటుకూరి బాలాజీ, భువనగిరి శ్యాంసుందర్‌లు అప్పటి టీచర్ దేవదానం సార్‌ను శాలువతో సన్మానించారు.

మఠంపల్లి: మండలంలో ప్రసిద్ధిగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని వేద పాఠశాలలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుదేవులు దక్షిణామూర్తి కంచి పరమాచార్య, శ్రీఆదిశంకరాచార్యుల వారికి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా విద్యార్థులు వేదపారాయణం గావించారు. కార్యక్రమంలో వేద పాఠశాల అధ్యాపకులు చీమలపాటి ఫణిశర్మ ఘనాపాటి పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబాకు పాలిభిషేకం చేశారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, గజ్జి అప్పారావు, వందనపు కృష్ణయ్య, ఎస్‌ఎన్.మూర్తి, నకిరెకంటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు సాయిబాబా దేవాలయినిక తరలివచ్చారు. ప్రత్యేక పూజలు వ్రతాలు నిర్వహించారు. మండలంలో నుండే కాకుండా నేరేడుచర్ల, పాలకీడు, హుజూర్‌నగర్ మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వేలాది మంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో సాయిబాబాకి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుత్తిగ రుక్మిణి, కుమారస్వామి, శశికళ, ప్రతీతో పాటు సాయి సేవకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని నల్లబండగూడెంలో గల సాయిమందిరంలో గురుపౌర్ణమి వేడకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆలయానికి కోదాడ పరిసర ప్రాంత భక్తులతో పాటు పక్కనే ఉన్న ఏపీలోని జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు మల్లెల రాణి బ్రహ్మయ్య, మండలపు కృష్ణకుమారిశేషు, ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, ముంద్ర రంగారావు, శ్రీనివాసరావు, రమేష్, శరభేశ్వర రావు, నారాయణ, రాంబాబు, శ్రీను, గోపయ్య తదితరులు ఉన్నారు.

మేళ్లచెరువు :గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విష్ణు వర్దన్ శర్మ,కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.


మునగాల : గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


గరిడేపల్లిలో దేవాలయంలో ప్రసంగిస్తున్న గురూజీ జుత్తిగ రవికుమార్


చిలుకూరు: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు


మేళ్లచెరువు సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


నడిగూడెం శ్రీ షిర్డీ సాయి మందిరంలో పాలాభిషేకం చేస్తున్న భక్తులు